క్లుప్తంగా

ఆకట్టుకున్న అర్జున తపస్సు



తపస్మాన్ ఎక్కుతున్న అర్జున వేషధారి

వెదురుకుప్పం: మండలంలోని మొరవ గ్రామంలో ఉన్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల ఆలయంలో జరుగుతున్న మహాభారత ఉత్సవాల్లో భాగంగా బుధవారం అర్జున తపస్మాన్ కార్యక్రమం ఆకట్టుకుంది. అంతకుముందు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. తదుపరి అర్జునుడు శివతత్వ గీతాలను ఆలపిస్తూ తపస్మాన్‌ను అధిరోహించే ఘట్టం అందరినీ ఆకట్టుకుంది. సంతాన ప్రాప్తి కోసం మహిళలు వరపడ్డారు. మధ్యాహ్నం భాగతారిణి సుమతిచే హరికథ కాలక్షేపం జరిగింది.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎన్నికల అధికారులు

శ్రీరంగరాజపురం: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలోని పిళ్లారికుప్పం క్రాస్ వద్ద అధికారులు విద్యావతి, ఎస్‌ఐ రాజకుళ్లాయప్ప వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల తనిఖీ అధికారి విద్యావతి మాట్లాడుతూ మండల సరిహద్దుల్లో తమిళనాడు రాష్ట్రం నుంచి అక్రమ మద్యం, నగదు తరలించే అవకాశం ఉంటుందని అందుకే 24 గంటలు విధులు నిర్వహిస్తూ అనుమానం వచ్చే ప్రతి వాహనం తనిఖీ చేస్తున్నామన్నారు. ప్రజలు, వాహదారులు కూడా సహకరించాలని కోరారు. అలాగే గ్రామాల్లో పార్టీల నగదు, మద్యం, ఇతరత్రా పంచుతుంటే 9440900692 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

జగనన్న పాలనలోనే ప్రతి ఇంటా సంక్షేమం



జగనన్నను గెలిపించుకుంటాం అని నినాదాలు చేస్తున్న మహిళలు

శ్రీరంగరాజపురం: సంక్షేమ కాంతులు జగనన్నకే సాధ్యం అని మండల కన్వీనర్ మణి అన్నారు. బుధవారం మండలంలోని చిల్లామాకులపల్లి, ఉడమాలకుర్తి, వెంకటాపురం, పిళ్లారికుప్పం పంచాయతీలో ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో మహిళలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటికీ వెళ్లి వివరించారు. రానున్న ఎన్నికల్లో సంక్షేమ రాజ్యం కావాలి అంటే మళ్లీ జగనన్నను మరోమారు సీఎంను చేసుకోవాలని పిలుపునిచ్చారు. పేదవారు ఆత్మగౌరవంతో జీవించాలంటే జగనన్నను, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మిని గెలిపించుకోవాలన్నారు. గ్రామాల్లో నిలిచిపోయిన పెండింగ్ పనులను జగనన్న ప్రభుత్వం వస్తేనే పూర్తి చేస్తుందన్నారు. కూటమి అభ్యర్థులు ఓటును నోటుతో కొనుగోలు చేయడానికి మాయమాటలతో, మోసాల మేనిఫెస్టోతో మిమ్మల్ని మోసం చేయడానికి వస్తారని మీరంత జాగ్రతగా ఉండాలన్నారు. అనంతరం పొదలపల్లిలో మహిళలు, వృద్ధులు జగనన్న పాటకు ఉత్సాహంగా డ్యాన్సులు చేశారు. కార్యక్రమంలో నాయకులు సర్పంచులు చిట్టి, విజయ, అనిత, లోకేష్, ఎంపీటీసీ సభ్యులు ఏసమ్మ, నాయకులు చిరంజీవిరెడ్డి, జనార్దన్, మహేష్, ఏకాంబరం, చిట్టిరెడ్డి, పరంధాము, గోవిందయ్య, నాగరాజుశెట్టి, లోకయ్య, ముత్తయ్య, గిరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టులో తనిఖీలు



సత్రవాడ వద్ద చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న ఎస్పీ మణికంఠ

నగరి: మండల, మున్సిపల్ పరిధిలో ఎన్నికల సంబంధిత భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ మణికంఠ బుధవారం పరిశీలించారు. మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రమైన మాంగాడు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించి చేపట్టిన భద్రత ఏర్పాట్లను డీఎస్పీ నరసింహమూర్తి వద్ద ఆరాతీశారు. అనంతరం సత్రవాడ వద్ద ఏర్పాటుచేసిన సరిహద్దు చెక్‌పోస్టును పరిశీలించి తనిఖీల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం పట్టణ పరిధిలోని పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్‌ఈబీ బృందానికి విడిది ఏర్పాటు నిమిత్తం సౌకర్యాలపై ఆరాతీశారు. ఎన్నికల భద్రతపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే మా లక్ష్యం

- అందుకే వైఎస్సార్‌సీపీలో చేరామన్న యూత్
- కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన మంత్రి ఆర్‌కే రోజా



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులతో మంత్రి ఆర్కే రోజా

నగరి: నగరి మున్సిపల్ పరిధిలో టీడీపీకి చెందిన యువత, కొత్త ఓటర్లు సుమారు 250 మంది బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కౌన్సిలర్ బీడీ భాస్కర్, అమర్ నాయకులు కృష్ణ, మగి, నవీన్, ఈశ్వర్, మురళి ఆధ్వర్యంలో టీడీపీ యూత్ వైఎస్సార్‌సీపీలో చేరారు. వారిలో ప్రముఖంగా సాయి, అప్పు, రంజిత్, తోఫిక్, ఫయాజ్, విక్కీ, ఆది, సాత్విక్, నంద, గుణ, ప్రకాష్, మోహన్, డాగుల్, పవన్, హేమంత్, హరి, జగన్, గౌతమ్, బాష, అనిల్, సీతారాం, మనోజ్, గణేష్, గౌతమ్ వీరితో పాటు పలువురు యువకులు పార్టీలో చేరారు. తొలుత పట్టణ పరిధిలో సిద్ధం జెండాలతో ర్యాలీ నిర్వహించిన వారు మంత్రి నివాస కార్యాలయానికి చేరుకుని పార్టీలో చేరగా మంత్రి పార్టీ కండువాలు వేసి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు విలువ ఇచ్చేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని 2014 ఎన్నికల్లో చంద్రబాబు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా ఏమార్చారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సచివాలయ ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. వలంటీర్లుగా నియమించి సేవ చేసే అవకాశాన్ని ఇచ్చిందన్నారు. యువకులను క్రీడలపరంగా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. 8వ తరగతి నుంచి ట్యాబ్‌లు అందించి ఇంగ్లిష్ మీడియం, సీబీఎస్‌ఈ అమలు చేస్తూ యువతకు బంగారు భవిష్యత్‌ను కల్పిస్తున్నారని చెప్పారు. యువనాయకుడైన ముఖ్యమంత్రి యువతకు పెద్దపీత వేశారని అలాగే స్థానికంగా మంత్రి తన ట్రస్టు ద్వారా పలువురు యువకులకు విద్యాపరంగా, క్రీడాపరంగా సహకారం అందిస్తున్నారని తాము అండగా నిలవాల్సిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని తెలుసుకుని పార్టీలో చేరుతున్నామన్నారు. మంత్రి మాట్లాడుతూ అండగా నిలవడానికి వచ్చిన యువతకు మనస్ఫూర్తిగా అందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.



పార్టీలో చేరేందుకు ర్యాలీగా వస్తున్న యువత



ఎస్‌బీఆర్ పురంలో ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి రోజా

ప్రతి పేదవాడికి అండగా..

పుత్తూరు: ప్రతి పేదవాడికి అండగా వైఎస్సార్‌సీపీ జెండా నిలుస్తుందని రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా అన్నారు. బుధవారం ఆమె వడమాలపేట మండలం ఎస్బీఆర్‌పురం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను అందజేసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

నగదు సీజ్

పాలసముద్రం: మండల సరిహద్దులోని తమిళనాడు సమీపంలో ఉన్న బలిజకండ్రిగ చెక్‌పోస్టులో బుధవారం వాహనాల తనిఖీల్లో భాగంగా పట్టుబడిన రూ.6,45,246 నగదును సీజ్ చేశామని ఎస్‌ఐ భారతి తెలిపారు. ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో బుధవారం బలిజకండ్రిగ చెక్‌పోస్టులో వాహన తనిఖీలు చేపట్టామన్నారు. అయితే తమిళనాడులోని పొద్దుటూరుపేట రమేష్ వాహనంలో రూ.6,45,246 నగదు లభ్యమైందన్నారు. అయితే అతని వద్ద నగదుకు సంబంధించి సరైన రికార్డులు లేకపోవడంతో నగదును సీజ్ చేశామని తెలిపారు.

జనమంతా సీఎం జగనన్న వెంటే..



పెనుమూరులో ఎన్నికల ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెనుమూరు(కార్వేటినగరం): కూటమిగా ఎన్ని పార్టీలు జత కట్టినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వెంటే జనం ఉంటారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు మహాసముద్రం దయాసాగర రెడ్డి తెలిపారు. బుధవారం పెనుమూరు గ్రామ పంచాయతీలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహాసముద్రం జ్ఞానేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా దయాసాగరరెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజాకర్షణ కలిగిన ఏకైక నాయకుడు సీఎం జగన్ అన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో జీడీనెల్లూరు ఎమ్మెల్యేగా కృపాలక్ష్మి, చిత్తూరు ఎంపీగా రెడ్డెప్పను భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు దొరస్వామి, నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు యశోదరెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు గోవింద రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కమలాకర రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూది మోహన్, మండల యువత అధ్యక్షుడు లోకేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ కోదండన్, ఎంపీటీసీ సభ్యులు సుహాసిణి, సర్పంచ్ దూది వెంకటేశులు, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, సర్పంచ్ జయచంద్రారెడ్డి, దేవరాజులురెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, గంధం ముని, చింతా చెన్నకేశవులు, మాజీ సర్పంచ్ ఈశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సుబ్రమణ్యం రెడ్డి, పులికల్లు బాలాజిరెడ్డి, పూర్ణచంద్రా రెడ్డి, రాజా రెడ్డి, మనోహర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల పాలనలో ప్రతి ఇంటికీ లబ్ధి



ఉపాధిహామీ కూలీలకు కరపత్రాలు అందించి ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

పాలసముద్రం: కులమతాలు, పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదే అని వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి మాజీ సర్పంచ్ గణేష్‌రెడ్డి అన్నారు. బుధవారం సింహరాజుపురం, శ్రీకావేరిరాజుపురం ఆదిఆంధ్రవాడ, సీఎం కండ్రిగ గ్రామాల్లో జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, మండల కన్వీనర్ తులసి యాదవ్, మాజీ మండల కన్వీనర్ సుబ్రమణ్యంరెడ్డి పార్టీ కార్యకర్తలతో కలసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక..

సింహరాజుపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వల్లరసు, అరుల్ వారితో 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారిని పార్టీ కండువాలు వేసి పార్టీకి సాదరంగా ఆహ్వానించారు.



వల్లరసును పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం కష్టపడి పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సుందరరాజు, సర్పంచ్ గాలి మహేష్ బాబు, మురుగేష్, గోవిందరాజులు, సర్పంచ్ అయ్యప్ప చంద్రశేఖర్‌రాజు, వరదరాజు, చిన్నవరదరాజు, సిద్దమందడి, అరుల్, కుట్టి, ప్రేమ్‌కుమార్, ఆనందన్, ప్రకాష్, రవిరెడ్డి, గోపాల్, సుమన్, ధనుంజయరెడ్డి, కేశవనన్, షణ్ముగరెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలన.. సంక్షేమానికి చిరునామా



ఎల్లాపల్లిలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

- సీఎం జగన్ పాలనను జనం మెచ్చారు
- కృపాలక్ష్మిని మీ ఇంటి బిడ్డగా భావించి ఆశీర్వదించండి
- పేదలకు, పెత్తందారులకు మధ్యే ఈ ఎన్నికలు
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి

గంగాధర నెల్లూరు: పేదల గుండెల్లో గూడు కట్టుకున్న ఏకైక వ్యక్తి సీఎం జగనన్న అని, సంక్షేమానికి చిరునామాగా ఈఐదేళ్లపాలన నిలిచిందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గంగా ధరనెల్లూరు మండలంలోని ఆంబోదరపల్లి, ఎల్లాపల్లి, మండల కేంద్రంలోని గంగాధర నెల్లూరు పంచాయతీల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు అడుగడుగునా హారతులు పట్టి గజమాలలు వేసి డిప్యూటీ సీఎం నారాయణస్వామికి భారీ స్వాగతం పలికారు.

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యం..

ప్రచారంలో భాగంగా గ్రామస్తులు డిప్యూటీ సీఎం నారాయణస్వామిపై పూలవర్షం కురిపించారు. బలరాం బాబు రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ బాణసంచా, డప్పు వాయిద్యాలతో గ్రామాల్లోని మహిళలతో హారతులు పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బలరాంబాబు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలను అభివృద్ధే సీఎం జగన్ లక్ష్యమన్నారు. చంద్రబాబు ఎస్సీలను మోసం చేసి వెన్నుపోటు పొడుస్తున్నారని, ఎస్సీలు అంటే చంద్రబాబుకు చులకనని, కల్లిబొల్లి మాటలు చెప్పి కుట్రలు చేయడానికి మళ్లీ వస్తున్నాడని ఆరోపించారు.

వెలుగులు నింపిన దేవుడు జగన్..

డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన దేవుడు జగనన్న అని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్న ఏకైక సీఎం జగనన్నే అన్నారు. పేదలకు జరుగుతున్న మంచిని చూసి ఓర్వలేక దుష్టశక్తులు ఎన్నో ప్రయత్నాలు చేసి అడ్డుకుంటున్నాయని ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి మరో 30 ఏళ్ల సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలను అవమానించిన చంద్రబాబు మోసకారి అని, ఎన్నికలు వచ్చే ముందు నక్క వినయాలు చూపిస్తాడని అన్నిటినీ నమ్మకండి అని, ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడిచిన వాడికి ప్రజలు ఒక లెక్కా అని మండిపడ్డారు. తన కుమార్తె కృపాలక్ష్మిని మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి ఆదరించి రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రి జగనన్నకు కానుకగా ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వేల్కూరు బాబురెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు మునిరాజారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి వీరక నెల్లూరు కోదండన్, వైస్ ఎంపీపీ హరిబాబు, మండల రైతు భరోసా కేంద్రాల అధ్యక్షుడు అంబోదరపల్లి బాబు రెడ్డి, అంబోదరపల్లి సర్పంచ్ లావణ్య, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఎల్లాపల్లి సర్పంచ్ ఎలిజబెత్, జీడీ నెల్లూరు వీసీ సుబ్రహ్మణ్యం, నాయకులు లోకనాథ రెడ్డి, గంగయ్య, ఏసురత్నం, ఢిల్లీకుమార్, మోసస్, కట్టకిందపల్లి వెంకటేష్, ఆరుల్ తదితరులు పాల్గొన్నారు.



కట్టకిందపల్లిలో డిప్యూటీ సీఎం నారాయణ స్వామిని సన్మానిస్తున్న గ్రామస్తులు

చంద్రబాబును నమ్మితే నట్టేట ముంచుతారు



నగరిలోని చింతలపట్టెడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆర్కే సెల్వమణి

నగరి: చంద్రబాబును నమ్మితే నట్టేట ముంచుతారని మంత్రి ఆర్కేరోజా భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి అన్నారు. బుధవారం ఆయన మున్సిపల్ పరిధిలోని చింతలపట్టెడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఐదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో అధికారంలోకి రావడానికి టీడీపీ అలివికాని హామీలు ఇచ్చిందన్నారు. ఇంటింటికీ గ్యాస్ పైప్‌లైన్ ఇస్తామని, ఉద్యోగం ఇస్తామని, మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని, ఉన్న విద్యుత్ బిల్లులు చెల్లించకండి అని, రద్దు చేస్తామని ఇలా 600 హామీలు ఇచ్చి ఏమార్చిందన్నారు. ఈ కారణంగా పలువురు అప్పుల పాలయ్యారన్నారు. కానీ ఆ బిల్లులు తగ్గించిన ఘనత మంత్రి రోజాకే చెల్లుతుందన్నారు. 2019లో జగనన్న ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చారని తెలిపారు. ఫలితంగా రూ.24.23 కోట్ల సంక్షేమం అందడంతో పాటు పలు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఈ సచివాలయ పరిధిలో మాత్రమే 733 మంది పెన్షన్ పొందుతున్నారంటే అది ప్రభుత్వ చలవే అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, వైస్ చైర్మన్ బాలన్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ బాలకృష్ణన్, నాయకులు నటరాజన్, ఏఆర్ వాసు, జగదీష్, గోవిందప్పన్, శేఖర్, ఇంద్రయ్య, మురుగ, ఆనంద్‌కుమార్, ఎల్లప్పరెడ్డి, రాజముత్తు పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా బూత్ కమిటీలు పని చేయాలి

నింద్ర: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం గ్రామస్థాయిలో బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు కలిసికట్టుగా పని చేయాలని మంత్రి రోజా సోదరుడు కుమారస్వామిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో మండలస్థాయి బూత్ కమిటీ సభ్యులతో సమీక్షించారు. పార్టీ గెలుపునకు తీసుకోవాల్సిన విషయాలపై చర్చించారు. ప్రతి ఒక్కరూ సైనికుడిలా పని చేసి రోజాను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభా, దుర్గాదేవి, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి శ్యామ్‌లాల్, మండల కన్వీనర్ వేణురాజు, సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, జిల్లా కార్యదర్శి మేరీ, కోఆప్షన్ సభ్యులు అనిల్, నాయకులు వీరయ్య, మునికృష్ణ, రామచంద్రారెడ్డి, సత్యరాజ్, మునిరాజ్, దినకర్, వెంకటేష్, సంపత్, శివయ్య, సుబ్రమణ్యం యాదవ్, దామోదరం, చార్లీ, మహేష్, మురళీకృష్ణ పాల్గొన్నారు.



బూత్ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న కుమారస్వామిరెడ్డి

అభివృద్ధికి పట్టం కట్టండి







చేతిలో కర్పూరం వెలిగించి హారతి ఇస్తున్న మహిళలు, కేవీఎం అగ్రహారంలో ప్రచారం చేస్తున్న కృపాలక్ష్మి, ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న కృపాలక్ష్మి

- నిస్వార్థంగా పాలన సాగించిన ఘనత సీఎం జగనన్నదే
- వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించండి
- ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

వెదురుకుప్పం: గడిచిన 58 నెలల కాలంలో గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో పేదలకు సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధి, గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఎమ్మెల్యే అభ్యర్థి కే.కృపాలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని పాతగుంట, ఎగువూరు, బలిజపల్లె, కేవీఎం అగ్రహారం, బందార్లపల్లె, కురివికుప్పం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కృపాలక్ష్మి మాట్లాడుతూ నవరత్నాల ద్వారా పేదలను అన్ని రంగాల్లోనూ ముందుకు నడిపించిన ఏకైక సీఎం జగనన్న అని అన్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి వారి స్థితిగతులు మెరుగుపడేందుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. సీఎం జగనన్న మదిలో మెదిలే ప్రతి ఆలోచన కూడా కేవలం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమేనని స్పష్టం చేశారు. ఏ వర్గం ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితి రాకూడదన్న సంకల్పంతో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసినట్లు గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లు లేని పేదలు ఉండకూదన్న ఉద్దేశంతో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలంతో పాటు ఉచితంగా ఇంటి నిర్మాణాలను చేపట్టిన ఘనత సీఎం జగనన్నకే దక్కిందన్నారు. నిస్వార్థంగా పాలన అందించి ప్రతి ఒక్క వర్గానికీ మేలు చేసిన సీఎం జగనన్నను మళ్లీ ఆదరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

కృపాలక్ష్మి కంటతడి..

కేవీఎం అగ్రహారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి కంటతడి పెట్టుకున్నారు. గ్రామానికి చేరుకోగానే మహిళలు అధిక సంఖ్యలో వచ్చి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఓ మహిళ తన చేతిలో కర్పూరం వెలిగించి కృపాలక్ష్మికి హారతి ఇచ్చి అభిమానం చాటుకోవడంతో ఒకింత భాగోద్వేగానికి లోనయ్యారు. తమ కుటుంబం పట్ల ఇంత ఆదరాభిమానాలు చూపుతున్న మీకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలమని కృపాలక్ష్మి కంటతడి పెట్టడం తో అక్కడే ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అందరూ చలించిపోయారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, జెడ్పీటీసీ సుకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, రాష్ట్ర కార్యదర్శి ధనుంజయరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, వైస్ ఎంపీపీ విజయ, సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, ఎంపీటీసీలు గుణశేఖర్, భాస్కర్, చిన్నబ్బ, కో-ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, మాజీ ఎంపీపీలు అరుణ, పురుషోత్తం, సింగిల్‌విండో డైరెక్టర్ మునికృష్ణారెడ్డి, సర్పంచ్‌లు భువనేశ్వరి, గోవిందయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యులు గురవారెడ్డి, రోశిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు గోవిందన్, పెద్దిరెడ్డి, చిన్నబ్బరెడ్డి, హేమశేఖర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు శివాజీ, సీనియర్ నాయకుడు భీమశంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు జగదీశ్‌రెడ్డి, వెంకటేశ్, ఈశ్వర రెడ్డి, బొజ్జారెడ్డి, రమణారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

నమ్మకానికి కేరాఫ్ అడ్రస్ జగనన్న



ప్రచారం చేస్తున్న డిప్యూటీ సీఎం కుమార్తెలు

కార్వేటినగరం: నమ్మకానికి కేరాఫ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తెలు ఇందిరా ప్రియదర్శిని, ప్రతిభాగాంధీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని డీఎం పురం పంచాయతీపరిధిలో ఎంపీపీ లత, సర్పంచ్ తులసి, ఎంపీటీసీ ధనశేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికలు పేదలు, పెత్తందారుల మధ్య జరుగుతున్నాయని తెలిపారు. తమ సోదరి కృపాలక్ష్మిని, అలాగే ఎంపీ రెడ్డెప్పను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మాజీ మండల కన్వీనర్ ధనుంజయవర్మ, మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణయాదవ్, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, వెంకటరత్నం, లక్ష్మయ్య, వెంకటేష్, విజయులురెడ్డి, బండి జగదీష్‌రెడ్డి, కందస్వామి, ఆనంద్, రవి, శేషాద్రి, సుబ్రమణ్యం, సుందర్‌రాజ్, దాము, మురగయ్య పాల్గొన్నారు.